క్లుప్తంగా

ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన సీఐ



ఎస్పీ మలికా గర్గ్‌కు పూల మొక్క అందిస్తున్న సీఐ

ఒంగోలు టౌన్: ఇటీవల జరిగిన సాధారణ బదిలీల్లో త్రిపురాంతకం సీఐగా బదిలీ అయినా బి.పాపారావు గురువారం బాధ్యతలు చేపట్టారు. సర్కిల్‌లో రిపోర్టు చేసిన అనంతరం ఆయన జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ మలికా గర్గ్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూల మొక్కను అందజేశారు. శాంతి భద్రతలు, నేరాల నిరోధంపై ప్రధానంగా దృష్టి సారిస్తానని ఆయన చెప్పారు.

చిరువ్యాపారులకు గొడుగుల అందజేత



గొడుగులు అందిస్తున్న లయన్స్ క్లబ్ ప్రతినిధులు

చీమకుర్తి: పట్టణంలోని ప్రధాన రహదారులు, కూడళ్లలో చిరువ్యాపారాలు చేసుకునే వారికి వేసవి నేపథ్యంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం గొడుగులు అందజేశారు. క్లబ్ అధ్యక్షుడు చలువాది బదరీనారాయణ, వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ బీ జవహర్ చేతుల మీదుగా అందించారు.

నెహ్రూనగర్‌లో రంజాన్ ఉపవాస ప్రార్థనలు



ముస్లింలతో కలిసి ప్రార్థనలు చేస్తున్న మారం వెంకారెడ్డి

చీమకుర్తి: పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా గురువారం చీమకుర్తి నెహ్రూనగర్‌లో ముస్లింలు ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ఏఎంసీ మాజీ చైర్మన్ మారం వెంకారెడ్డి హాజరై ప్రార్థనలు చేశారు. ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు.

హాస్టల్ విద్యార్థులకు విద్యా మెటీరియల్ పంపిణీ

కొత్తపట్నం: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా బొమ్మిశెట్టి సీతమ్మ మెమోరియల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న సీహెచ్ కోటేశ్వరరావు విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేశారు. అలాగే విద్యా సామగ్రి పాఠశాల హెచ్‌ఎం పాలేటి సుబ్బారావు చేతుల మీదుగా పంపిణీ చేశారు. పత్రే వెంకట్రావు, శరత్ చంద్ర, మన్నెం వెంకట్రావు, కృష్ణమూర్తి, రవీంద్ర, మల్లేశ్వరావు పాల్గొన్నారు. సెలెక్ట్ అయిన విద్యార్థుకు యూనిఫాం అందజేశారు. తన కుమారుడు చక్కా రణధీర్ ప్రసాద్ పుట్టిన రోజు సందర్భంగా హె చ్‌ఎం నత్తల ఝాన్సీరాణి అధ్యక్షతన ఒంగోలు నగర మేయర్ గంగాడ సుజాత చేతులు మీదుగా గ్లాసులు అందజేశారు. కార్పొరేటర్ కుర్రా ప్రసాద్ బాబు, జేఈ బాబురావు, ఎంఈవో కి.కిషోర్‌బాబు, ఉపాధ్యాయులున్నారు.

జగనన్నే మా నమ్మకమని గట్టిగా చెప్పండి



నాగులుప్పలపాడులో నాయకులతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సుధాకర్‌బాబు



ముప్పాళ్లలో ఇంటికి స్టిక్కర్ అంటిస్తున్న ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి, నాయకులు



బండ్లమిట్టలో కార్యక్రమంలో పాల్గొన్న ఒడా చైర్‌పర్సన్ సింగరాజు మీనాకుమారి

- సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

నాగులుప్పలపాడు: పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మా నమ్మకం అని ప్రతిఒక్కరూ అనేలా ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు వైఎస్సార్ సీపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని మండలంలోని అన్ని గ్రామాల్లో గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం నిర్వహిస్తున్న తీరును గమనించడానికి మండలంలోని అన్ని గ్రామాల్లో ఎమ్మెల్యే సుధాకర్‌బాబు పర్యటించారు. ప్రతి గ్రామ సచివాలయంలో నాయకులు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధుల సారధ్యంలో నిర్వహించాల్సిన కార్యక్రమంపై నాయకులతో సమీక్షించారు. ప్రతి గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగనన్న అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆయా కుటుంబాలను ఆరా తీసి పాలనపై ప్రజలకున్న నమ్మకాన్ని తెలుసుకోవాలని సూచించారు. జగనన్నకు మద్దతుగా నిలిచేందుకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్‌కు ప్రతి కుటుంబంతో ఫోన్ చేయించాలని తెలిపారు. ముప్పాళ్ల గ్రామంలో నిర్వహిస్తున్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమంలో ఎంపీపీ నలమలపు అంజమ్మ కృష్ణారెడ్డి పాల్గొని ప్రతి ఇంటిలో పథకాల గురించి వివరించారు. వారి ఇళ్లలో జగనన్న స్టిక్కర్లు అంటించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు, పీడీసీసీబీ డైరెక్టర్ పెనుబోతు రంగారావు, నాయకులు కంచర్ల సుధాకర్, యర్రా దశరథ, ప్రసన్న, దాసరి వరప్రసాద్, గుడూరు రాంబాబు, పాద శ్రీధర్, పాద పవన్, మందా హెప్సీరాణి, వైకుంఠ పద్మశ్రీ వీరాంజనేయులు, కాట్రగడ్డ శ్రీనివాసరావు, కోయి హనుమయ్య, వడ్డిముక్కల శ్రీనవాసరావు, కుమ్మారి సుధాకర్, సచివాలయ కన్వీనర్లు, గృహ సారధులు, వలంటీర్లు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీతోనే గ్రామాల అభివృద్ధి

కొత్తపట్నం: గ్రామాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాలు అమలు చేయటంలో వైఎస్సార్ సీపీతోనే సాధ్యమని రంగాయపాలెం సర్పంచ్ గాలి స్వరూప అన్నారు. జగనన్నే మా భవిష్యత్తు మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా రంగాయపాలెం, కె.పల్లెపాలెం, ఈతముక్కల గ్రామాల్లో గురువారం పర్యటించారు. సంక్షేమ పథకాలు వివరించి ప్రజల నుంచి అభిప్రాయాలు సేకరించి వారి అనుమతితో ఇంటికి స్టిక్కర్లు అంటించారు. కె.పల్లెపాలెంలో విశ్వనాథపల్లి ఆనందరావు ఆధ్వర్యంలో గృహసారథులు, కన్వీనర్లు, నాయకులు గడపగడపకు వెళ్లి సంక్షేమ పథకాలు అమలు గురించి వివరించారు. ఈతముక్కలో మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆళ్ల రవీంద్రరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నిర్వహించారు. షేక్ కరిముల్లా, సయ్యద్ గౌస్‌బాషు, వైఎస్సార్ సీపీ మైనార్టీ అధ్యక్షుడు షేక్ అజీమ్, ఎస్సీసెల్ మండల కార్యవర్గ సభ్యుడు నిమ్మల శ్రీనివాసరావు, గాలి ముసలారెడ్డి, కొక్కిలగడ్డ నాంచార్లు పాల్గొన్నారు.



రంగాయపాలెంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం నిర్వహిస్తున్న సర్పంచ్ స్వరూప

ఉత్సాహంగా 'జగనన్నే మా భవిష్యత్'

ఒంగోలు: జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమం నగరంలో ముమ్మరంగా సాగుతోంది. గురువారం స్థానిక బండ్లమిట్టలో ఒంగోలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సింగరాజు మీనాకుమారి, 25వ డివిజన్ కార్పొరేటర్, డిప్యూటీ మేయర్ వేమూరి సూర్యనారాయణ.. ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పథకాలు గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలు పొందే విషయంలో ఏమైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా, ఎదురవుతుంటే ఎటువంటివి ఎదురవుతున్నాయా అని తెలుసుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రజల ఆకాంక్ష మేరకు వారి ఇళ్లకు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖచిత్రంతో కూడిన స్టిక్కర్లను అంటించారు. వలంటీర్ల పనితీరు, అందిన పథకాలు వంటి వాటిపై ప్రజలనుంచి సానుకూలత లభించింది. ఈ సందర్భంగా ఒడా చైర్మన్ మీనాకుమారి మాట్లాడుతూ సంక్షేమ రథ సారథి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, అందరి సంక్షేమాన్ని కాంక్షించే వాసన్నకు అండగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. 25వ డివిజన్ నాయకులు హైమావతి, సుభాషిని, యశ్వంత్, సత్యం, అజయ్‌బండారు, రాఘవేంద్ర పాల్గొన్నారు.



33వ డివిజన్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్న కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంత కుమారి, తదితరులు

33వ డివిజన్‌లో..

స్థానిక 33వ డివిజన్‌లో కార్పొరేటర్ పెద్దిరెడ్డి నియంతకుమారి, భాస్కరరెడ్డి ఆధ్వర్యంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జరిగింది. గడపగడపకు తిరుగుతూ సంక్షేమ పథకాల అమలు తీరుతెన్నులపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వంలో ఎటువంటి లబ్ధి చేకూరింది, చేకూరితే దానిని పొందడానికి ఏమైనా సమస్యలు ఉన్నాయా అంటూ ప్రశ్నించి సమాధానం రాబట్టారు. వలంటీర్ వ్యవస్థ వల్ల ఉపయోగమా లేదా అనేది కూడా ప్రజలనే అడిగితెలుసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రజానీకం మాట్లాడుతూ గతంలో ప్రతి దానికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ పనిమానుకుని తిరగాల్సి వచ్చేదని, కానీ నేడు తాము ఇంటి వద్ద ఉండే సమయం తెలుసుకుని మరీ వలంటీర్లు వచ్చి పథకాలు ఇస్తున్నారని పేర్కొంటూ సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు. నగరపాలక సంస్థ కోఆప్షన్ మెంబర్ షేక్ రషీదా నాగూర్, సచివాలయం కన్వీనర్లు దగ్గుబాటి జయరామిరెడ్డి, నాగిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు జేమ్స్, అజయ్‌కుమార్, నాగూరి వాసుబాబు, రవి, అంజి తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు



ట్రోఫీ అందిస్తున్న ప్రణీత్ రెడ్డి

ఒంగోలు: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని జైభీమ్ యువత ఏర్పాటు చేసిన టెన్నిస్ బాల్ సర్కిల్ క్రికెట్ టోర్నీ విజేతలకు వైఎస్సార్ సీపీ యువనాయకులు బాలినేని ప్రణీత్‌రెడ్డి మెమెంటోలు, బహుమతులు అందించారు. గురువారం రాత్రి స్థానిక డీఆర్‌ఆర్‌ఎం మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో ఈ కార్యక్రమం జరిగింది. ప్రథమ స్థానంలో నిలిచిన జంగా భాస్కర్ ఎలెవెన్స్, ద్వితీయ స్థానంలో నిలిచిన సత్తి ఎలెవన్, మూడో స్థానంలో నిలిచిన శివ ఎలెవన్స్‌కు, అదే విధంగా నెట్‌బాల్, పుట్‌బాల్‌పోటీల విజేతలకు ట్రోఫీలు అందించారు. జైభీమ్ నాగేశ్వరరావు, పత్రె వెంకట్రావు, కార్పొరేటర్లు, ఇమ్రాన్‌ఖాన్, కొప్పర్ల కమల, మారెళ్ల సుబ్బారావు, చాందిని ప్రియ తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి సొసైటీ ప్రెసిడెంట్‌గా ఓబుల్‌రెడ్డి

చీమకుర్తి: చీమకుర్తి వ్యవసాయ సహకార సంఘం ప్రెసిడెంట్‌గా రిటైర్డ్ టీచర్ గోపిరెడ్డి ఓబుల్‌రెడ్డిని ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు నియమించారు. పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు.

అందరికీ ఉద్యోగాలు ఇవ్వాలి

ఒంగోలు: సర్టిఫికెట్ల పరిశీలన పూర్తిచేసుకున్న ప్రతి ఒక్కరికీ ఉద్యోగ అవకాశం కల్పించాలని డీఎస్సీ 1998 అభ్యర్థులు విజ్ఞప్తి చేశారు. గురువారం ప్రకాశం భవనం వద్దకు చేరుకుని జగనన్నకు విన్నపం పేరుతో కార్యక్రమం నిర్వహించారు. 1998 డీఎస్సీ అభ్యర్థి వై.శివగోవిందరావు మీడియాతో మాట్లాడుతూ తమ అందరికీ ఉద్యోగాలు ఇస్తామని సీఎం హామీ ఇచ్చారన్నారు. ఆ మేరకే ధృవపత్రాల పరిశీలన కూడా పూర్తయిందన్నారు. మొత్తం 734 మంది అభ్యర్థులంతా దరఖాస్తు చేసుకున్నారని, కానీ నేడు కొంతమందికి మాత్రమే ఉద్యోగాలు ఇవ్వడం తమను వేదనకు గురిచేసిందన్నారు. ఈ విషయాన్ని మాజీమంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకువెళ్ళగానే ఆయన బుధవారం మార్కాపురానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌తో మాట్లాడించారన్నారు. అందరికీ ఉద్యోగాలు ఇచ్చినట్లుగా సీఎం భావిస్తున్నారని, మధ్యలో అధికారులు జారీచేసిన ఉత్తర్వులు ఒక్కో జిల్లాలో ఒక్కో రకంగా ఉంటుండడంతో ప్రకాశం జిల్లాలో 561 మంది ఇబ్బందులు పడుతున్నట్లు వివరించామన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించారని, అయినప్పటికి లోపం ఎక్కడో అధికారులు పరిశీలించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. 1998లో మిగిలిపోయిన పోస్టులు మాత్రమే ఇస్తామని తాజాగా చెప్పడం సరికాదని, ఎన్నో ఏళ్లుగా ఈ ఉద్యోగం కోసం ఆశగా ఎదురుచూస్తున్న తమకు అవకాశం కల్పించమని అధికారులను, ప్రభుత్వాన్ని వేడుకుంటున్నామన్నారు. ఎస్.కె మీరావలి, పీవీఎస్ శైలజ, ఎస్.శైలజ, సందీప్, ఖాదర్‌భాషా, టి.నాగరాజు, వెంకటేశ్వరరెడ్డి, జయరావు తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ విగ్రహావిష్కరణను జయప్రదం చేయండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ, జెడ్పీటీసీ, తదితరులు

చీమకుర్తి: డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని చీమకుర్తి ఎంపీపీ యద్దనపూడి శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్మన్ చల్లా అంకులు, జెడ్పీటీసీ సభ్యుడు వేమా శ్రీనివాసరావు, వైఎస్సార్ సీపీ పట్టణ కన్వీనర్ క్రిష్టిపాటి శేఖరరెడ్డి, రూరల్ కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు. గురువారం చీమకుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. శుక్రవారం అంబేడ్కర్ జయంతి సందర్భంగా మండల తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహాన్ని వైఎస్సార్ సీపీ రీజినల్ కో ఆర్డినేటర్, ఒంగోలు ఎమ్మెల్యే బాలినేని శ్రీనివాసరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ చేతుల మీదుగా ఆవిష్కరిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి బాపట్ల ఎంపీ నందిగం సురేష్, సంతనూతలపాడు, చీరాల, మార్కాపురం ఎమ్మెల్యేలు టీజేఆర్ సుధాకర్‌బాబు, కరణం బలరామకృష్ణమూర్తి, కేపీ నాగార్జునరెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి ముఖ్య అతిథులుగా హాజరవుతారని వారు వెల్లడించారు. చీమకుర్తితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో మన్నం శ్రీధర్, షేక్ ఖాదర్‌బాషా, పేరం శ్రీనివాసరావు, మంచా హరికృష్ణ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

పొగాకు ధరల పరిశీలన

ఒంగోలు రూరల్: పొగాకు బోర్డు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శ్రీధర్‌బాబు వేలం కేంద్రం-2, వేలం కేంద్రం-1 వెల్లపల్లి కేంద్రాలను సందర్శించి పొగాకు వేలం శైలిని పరిశీలించారు. గురువారం వేలం కేంద్రాలలో గ్రేడుల వారిగా పొగాకు ధరను పరిశీలించారు. ఈ సందర్భంగా రైతు నాయకులు పొగాకు బోర్డు పొగాకు ముక్క, చురా కొనుగోళ్ళు చేసేందుకు అవకాశం కల్పించినందుకు వేలం కేంద్రాలలో చురా, ముక్కలను అమ్మకాలు సాగించేందుకు అనుమతి ఇవ్వడంపై వేలం కేంద్రం-2 రైతులు ఈడీ శ్రీధర్‌బాబును ఘనంగా సన్మానించారు. శ్రీధర్‌బాబు మాట్లాడుతూ పొగాకు మార్కెట్ ధర్లపై సంతృప్తి వ్యక్తం చేశారు. మార్కెట్ ధరలు తగ్గకుండా చివరి వరకు ఇదే విధంగా కొనసాగేలా చూస్తానని రైతులకు స్పష్టమైన హామీ ఇచ్చారు. పొగాకు యాక్షన్ మేనేజర్, సెక్రటరీ దివి వేణుగోపాల్, ఒంగోలు ఆర్.ఎం. లక్ష్మణరావు, వేలం నిర్వహణ అధికారి కె.రామకృష్ణ, రైతు నాయకులు, పొగాకు బోర్డు మెంబరు మారెడ్డి సుబ్బారెడ్డి, పి.వరప్రసాద్, బుడపాటి బ్రహ్మయ్య, పాటేళ్ళ ప్రసాద్, శేషయ్య పాల్గొన్నారు. గురువారం పొగాకు వేలం కేంద్రానికి 826 బేళ్ళు రాగా, 742 బేళ్ళు కొనుగోళ్ళు జరిగాయి. 37 బేళ్ళు నోబిడ్ అయ్యాయి. గరిష్ట ధర రూ.200 పలుకగా కనిష్ట ధర రూ.168, సరాసరి ధర రూ.186.44 గా నమోదయినట్లు వేలం నిర్వహణ అధికారి కె.రామకృష్ణ తెలిపారు.

గ్రామీణ ప్రజల కోసమే ఫ్యామిలీ డాక్టర్

ఒంగోలు రూరల్: గ్రామీణ ప్రజల ఆరోగ్యం మెరుగుదలకు ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని మండల మెడికల్ ఆఫీసర్ డా. ఎస్. వాణి అన్నారు. రూరల్ మండలంలోని దశరాజుపల్లెలో గురువారం పరీక్షలు నిర్వహించారు. స్థానిక ఏఎన్‌ఎం మరియమ్మ మందులు అందజేశారు. కార్యదర్శులు రేవతి, కళ్యాణి, సర్పంచ్ శ్రీదేవి, వైఎస్సార్ సీపీ మండల నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు పాల్గొన్నారు.

16న నూతన జీవధ్వజ ప్రతిష్ఠ

ఒంగోలు టౌన్: నగరంలోని కేశవస్వామి పేటలో వేంచేసియున్న శ్రీ గంగా అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానం ఈనెల 16 నూతన జీవధ్వజ ప్రతిష్ఠ చేయనున్నట్లు ధర్మకర్తల మండలి చైర్మన్ ఈదుపల్లి గురునాథరావు, ఈఓ డి.రజనీ గురువారం ఒక ప్రకటనలో కుమారి తెలిపారు. ఆదివారం ఉదయం ప్రారంభమయ్యే కార్యక్రమంలో భాగంగా శ్రీమహాగణపతి పూజ, పుణ్యాహవాచనం, వాస్తు పూజ, ప్రధాన మండపారాధన, ధ్వజస్తంభ అభిషేకం, హోమం, బలి ప్రదానం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించనున్నాయని వివరించారు. ధర్మకర్తల మండలి సభ్యులు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

రక్తదానం చేయడం హర్షణీయం

ఒంగోలు అర్బన్: జీజీహెచ్‌లో పనిచేసే ఉద్యోగులు, సిబ్బంది, వైద్య విద్యార్థులు రక్తదానం చేయడం హర్షణీయమని జీజీహెచ్ సూపరింటెండెంట్ భగవాన్ నాయక్, వైద్య కళాశాల ప్రిన్సిపాల్ సాల్మాన్‌రాజు అన్నారు. గురువారం జీజీహెచ్‌లో బ్లడ్ బ్యాంకులో రక్త నిల్వలు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండేందుకు సిబ్బంది. వైద్య విద్యార్థులు రక్తదానం కార్యక్రమం ద్వారా రక్తదానం చేశారు. ఆర్‌ఎంఓ చైతన్యవర్మ, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్, డిప్యూటీ సూపరింటెండెంట్ బాలాజీ నాయక్, బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ మనీష్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ తిరుమలరావు పాల్గొన్నారు.

మెరుగైన సేవలు అందించాలి

- మార్కెట్ కమిటీకి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు పిలుపు

చీమకుర్తి: వ్యవసాయ మార్కెట్ కమిటీ ద్వారా రైతులకు మెరుగైన సేవలు అందించాలని సంతనూతలపాడు ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు నూతనంగా బాధ్యతలు స్వీకరించిన మద్దిపాడు వ్యవసాయ మార్కెట్ కమిటీకి సూచించారు. ఏఎంసీ చైర్మన్ మారెళ్ల బంగారుబాబు ఆధ్వర్యంలో సంతనూతలపాడులోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో గురువారం నిర్వహించిన మొదటి సమావేశానికి ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్ బాబు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రైతులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు మూతబడిన పశువుల సంతను పునరుద్ధరించడం, ఏడుగుండ్లపాడు, ఉప్పుగుండూరులోని మార్కెట్ కమిటీ గోడౌన్‌లకు అవసరమైన మరమ్మతులు చేయడం, ఇతర సమస్యలకు పరిష్కారాలపై మార్కెట్ కమిటీ సభ్యులతో ఎమ్మెల్యే టీజేఆర్ సమీక్షించారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ సంతనూతలపాడు మండల కన్వీనర్ దుంపా చెంచిరెడ్డి, ఎంపీపీ బీ విజయ, సంతనూతలపాడు సర్పంచ్ దర్శి నాగమణి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే టీజేఆర్ సుధాకర్‌బాబు

నాణ్యమైన విద్యుత్ అందించాలి

కొత్తపట్నం: గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన విద్యుత్‌ను అందించేందుకు తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ ఎస్ఈ కేవీ సత్యనారాయణ విద్యుత్ సిబ్బందిని ఆదేశించారు. గురువారం విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ సిబ్బందితో మాట్లాడుతూ విద్యుత్ బకాయిలను వెంటనే చెల్లించడానికి విద్యుత్ సిబ్బంది వెంటాడాలని కోరారు. అగ్రికల్చర్ 3,087 విద్యుత్ కనెక్షన్లకు గాను రూ.45.72 లక్షలు, గృహాలు 4,892 రూ.2.66 కోట్లు, నాన్ శ్లాబ్ 403 కనెక్షన్లు గాను రూ.2.74 కోట్లు బకాయిలు చెల్లించాల్సి ఉందని వారికి నోటీస్‌లు జారీ చేసి కట్ చేయాలని ఆదేశించారు. విద్యుత్ అంతరాయం లేకుండా అందించాలని కోరారు. విద్యుత్ సిబ్బంది పనిచేసే గ్రామాల్లో ఉండటం లేదని ఫిర్యాదులు వచ్చాయని తప్పనిసరిగి ఆయా గామాల్లో ఉండాలని హెచ్చరించారు. విద్యుత్ ఈఈ పి.శ్రీనివాసులు, డీఈ ఆర్.మోహన్‌రావు, ఏఈ జి.వీరాంజనేయులు, ఎల్‌ఐలు జాన్, వెంకటయ్య, టెక్నికల్ అసిస్టెంట్ మాధవరావు, ఎల్‌ఎంలు కోటేశ్వరరావు, లక్ష్మయ్య, రాజు, రవీంద్ర, జేఎల్‌ఎంలు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతి ఉత్సవాలు నేడు

ఒంగోలు రూరల్: అంబేడ్కర్ 132వ జయంతి సందర్భంగా కరవది అంబేడ్కర్ నగర్‌లోని అంబేడ్కర్ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో రైల్వేస్టేషన్ వద్ద గల అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి జయంతి కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు అంబేడ్కర్ స్టడీ సర్కిల్ తెలిపింది. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చిన్నారులకు అందించనున్నట్లు తెలిపారు. ఆదివారం సాయంత్రం 7 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగ సభ నిర్వహించనున్నట్లు స్టడీ సర్కిల్ నిర్వాహకులు తెలిపారు. 17వ తేదీ మాస్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు జి.శివాజీ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు పూర్తయిన అంబేడ్కర్ విగ్రహావిష్కరణ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు శివాజీ మీడియాకు తెలిపారు.